మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
ఆదివారం - 14 - సెప్టెంబర్ - 2025 : పేజీలు 8

## జిల్లా నూతన కలెక్టర్‌గా ఓ.ఆనంద్ బాధ్యతల స్వీకరణ



**అనంతపురం,కలెక్టరేట్ సెప్టెంబర్ 13 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా నూతన కలెక్టర్‌గా ఓ.ఆనంద్ శనివారం మధ్యాహ్నం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ముందుగా కలెక్టరేట్‌కు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్‌కు డిఆర్ఓ ఏ. మలోల,కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్ పూల మొక్కలను అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌కు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ దేవుని పటానికి నమస్కరించారు. తదనంతరం నూతన జిల్లా కలెక్టర్‌గా ఓ. ఆనంద్ పదవీబాధ్యతలు స్వీక రించారు. ఆ తరువాత పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, పెన్న అహెూబిలంశ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అర్చకులు

మిగతా 2లో

# అక్రమ నిర్మాణం...చర్యలు శూన్యం



- ముస్సిపల్ స్థలంలో ఇల్లు కట్టి, ముడుపులతో చక్రం తిప్పుతున్న డేవిడ్ నాయక్
- ఆక్రమణ తొలగింపులో అధికారుల అలసత్వం
- నోటీసులు అందించి బేరం కుదుర్చుకున్నట్లు ప్రచారం
- టిడిపి నాయకుడికీ పెద్ద మొత్తం
- అధికార పార్టీ నాయకుడి ఒత్తిడితో అడుగు ముందుకు వేయని మున్సిపల్ అధికారులు

**అనంతపురం సెప్టెంబర్ 13 మనంన్యూస్ :** గుత్తిమున్సిపాలిటీపరిధిలోని తురకపల్లి రోడ్డులో లక్షలు విలువ చేసే ప్రభుత్వ స్థలం కబ్జాకు గురైన అధికారులు ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. కబ్జా చేసిన డేవిడ్ నాయక్ ఈ స్థలంలో విలాసవంతమైన ఇల్లు నిర్మించుకోవడంరాజకీయ నాయకులకు కూడా కలిసొస్తోంది. అధికారులు చర్యలు తీసుకోకుండా ఉండడం కోసం డేవిడ్ నాయక్ స్థానిక ఓ నాయకుడి సహకారం కోసం ఆ నాయకుడికి పెద్ద మొత్తం అందించినట్లు ప్రచారం జరుగుతోంది. విలువైన ఈ స్థలం, ఇంటిని కాపాడుకోవడానికి డేవిడ్ నాయక్ అధికారులకు, నాయకులకు పెద్ద మొత్తం అందించి చర్యలు తీసుకోకుండాఆపుకున్నట్లు గుత్తి పట్టణంలో చర్చ జరుగుతోంది. వజ్రకరూరు మండలం వెంకటంపల్లి తండాకు చెందిన డేవిడ్ నాయక్ ఉపాధి కోసం గుత్తికి వలస వచ్చి స్థిరపడ్డాడు. గ్రామ గ్రామాలు తిరుగుతూ అక్రమ మార్గాలను ఎంచుకున్నాడు. తన అక్రమ మార్గాలకు సహకరించాలని ఓ పెద్ద మనిషిని సంప్రదించి ఆయనకు రెగ్యులర్ గా ముడుపులు ఇవ్వడం అలవాటు చేశాడు. ఎంతో పేరు ప్రతిష్టలు కలిగిన ఆ పెద్ద మనిషి డేవిడ్ నాయక్ కారణంగా గుత్తిలో తీవ్రమైన నిందారోపణలు ఎదుర్కొంటున్నాడు. పెద్దమనిషికి ముడుపులు అందించి ఆయన సహకారంతో విదేశీ పర్యటనలకు వెళ్లిన డేవిడ్ నాయక్ విదేశీ పర్యటనలు ముగించుకుని తిరిగి వచ్చిన తర్వాత కూడా తిరిగి పెద్దమనిషికి పెద్ద మొత్తంలోనే నగదు రూపంలో కానుకలు అందిస్తాడు. గుత్తిలో పెద్దమనిషిపై జరుగుతున్న చర్చ ఆ పెద్దాయన హుందాతనానికి మచ్చతెస్తోంది .ఎటువంటి విద్యాభ్యాసంచేయనిడేవిడ్‌నాయక్ చదవడం రాయడం మాత్రం నేర్చుకున్నాడు. అయితే నకిలీ సర్టిఫికెట్లను సృష్టించుకునిఉన్నత విద్యావంతుడు అవతారం ఎత్తాడు. వీటన్నింటితో పాస్పోర్ట్, వీసా పొంది, ముడుపులు తీసుకున్న పెద్దమనిషి ఆశీర్వాదంతో విదేశాలకు వెళ్లాడు. మోసం, అక్రమార్జన కోసమే విదేశాలకు వెళ్లి, అక్కడ కూడా అనేకమైన తప్పుడు కార్యక్రమాలు చేసి అక్కడి ప్రజలను నమ్మించి పెద్ద మొత్తంలో విదేశీ కరెన్సీని పోగు చేసుకుని తిరిగి

మిగతా 2లో

*డేవిడ్ నాయక్. ఈ పేరు గుత్తి పట్టణంలోని ఒక సమాజంలో తెలియని వారు ఉండరు. చదవడం, రాయడం మాత్రం తెలిసిన డేవిడ్ నాయక్ అక్రమ మార్గాల్లో ఆస్తులు సంపాదించడంలో ఆరితేరిపోయాడు. మునిసిపల్ స్థలాన్ని ఆక్రమించి విలాసవంతమైన ఇల్లు నిర్మించుకున్నాడు. రాజకీయ నాయకులకు పెద్ద మొత్తం అందించి ఓ నాయకుడి అండతో అధికారులు ఆక్రమణను తొలగించకుండా కాపాడుకుంటున్నాడు. నోటీసులు అందించిన అధికారులకు సైతం పెద్ద మొత్తంలోనే ముట్టజెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. ఎటువంటి విద్యార్హతలు లేని డేవిడ్ నాయక అక్రమాలను ఆయన కుటుంబ సభ్యులు అసహ్యించుకుంటున్నట్లు తెలిసింది. స్థానికంగా చేస్తున్న ఈ అక్రమాలతో పాటు, గుత్తి పట్టణానికి చెందిన ఒక పెద్ద సహకారంతో డేవిడ్ నాయక్ మోసాలు విదేశాల వరకు వ్యాపించాయి. సహకరించిన పెద్దాయనకు సైతం డేవిడ్ నాయక్ పెద్ద మొత్తంలోనే నగదును బహుమతుల రూపంలో అందించినట్లు సమాచారం.*

## శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీగా ఎస్.సతీష్ కుమార్ నియామకం



**పుట్టపర్తి సెప్టెంబర్ 13 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా నూతన ఎస్పీగా ఎస్.సతీష్ కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర హెూంశాఖ ఆదేశాలు జారీ చేసింది.ప్రస్తుతముఇక్కడ పనిచేస్తున్న ఎస్పీవిరత్నబదిలీ చేస్తూ గుంటూరు జిల్లాఎస్పీగాపనిచేస్తున్న సతీష్ బాబును శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీగా నియమించారు.శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీగాపనిచేసినరత్న జిల్లాలో శాంతి భద్రతల విషయంలో సమర్థవంతంగావ్యవహరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్పీల బదిలీలను ప్రభుత్వం చేపట్టడంతో, శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీబదిలీసైతంఉంటుందని ప్రచారంజరిగింది.అందుకు అను గుణంగానే జిల్లా ఎస్పీని బదిలీ చేశారు.

## డ్రిప్ రైతులను ఆదుకోవాలి

- గుత్తి కోటను సాంస్కృతిక,పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి
- సీఎం చంద్రబాబుకు అనంత ఎంపీ అంబికా విన్నపం



**అనంతపురం సెప్టెంబర్ 13 మనం న్యూస్ ప్రతినిధి :** జిల్లాలో డ్రిప్ ఇరిగేషన్ రైతులను ఆదుకోవాలని, సబ్సిడీలు పొడిగించాలని,గుత్తి కోటను పర్యాటక కేంద్రంగాఅభివృద్ధి చేయాలని అనంత పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు.ఇటీవల నగరంలో జరిగిన సూపర్ 6,సూపర్ హిట్ బహిరంగ సభలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ముఖ్యమంత్రి చంద్రబాబు కు ఐదు సమస్యలపై వేరు వేరుగా వినతిపత్రాలు అందజేశారు. అనంతపురం జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని గరిష్టంగా 10 ఎకరాల వరకు 90శాతం డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీని వర్తింప చేయాలని కోరారు.గుత్తి కోటను సాంస్కృతిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు డిజిటల్ టెక్నాలజీలతో

మిగతా 2లో

## ప్రభుత్వ సేవలను పారదర్శకంగా ముందుకు తీసుకెళ్తాం

### జిల్లా కలెక్టర్‌గా ఏ. శ్యాం ప్రసాద్ పదవి బాధ్యతలు స్వీకరణ



**పుట్టపర్తి సెప్టెంబర్ 13 మనంన్యూస్ :** ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల సహకారంతో ప్రభుత్వ సేవలను పారదర్శకంగా ముందుకు తీసుకెళ్లి జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేస్తానని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో నూతనంగా జిల్లా కలెక్టర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను పలువురు అధికారులు, సిబ్బంది పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలిసిన మీడియా విలేకరులతో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ తాను పార్వతీపురం మన్యం జిల్లా నుండి కలెక్టర్‌గాబదిలీఅయ్యి శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించానన్నారు. సత్యసాయి జిల్లాతో తనకు అవినాభావ సంబంధం ఉందని, తన కుమార్తె

మిగతా 2లో

## వైసీపీ దుష్ప్రచారాలు నమ్మవద్దు..

- ఎన్టీఆర్ వైద్య సేవలు, మెడికల్ కళాశాలలు ప్రైవేటుపరం చేయడం లేదు
- 16 మందికి రూ.10.72లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే సునీత



**అనంతపురం సెప్టెంబర్ 13 మనం న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలో కొత్తగా నిర్మించే మెడికల్ కళాశాలలను, ఎన్టీఆర్ వైద్య సేవల్ని ప్రైవేటు పరం చేస్తున్నారంటూ వైసీపీచేస్తున్న దుష్ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు.శనివారం అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాల్లోని మొత్తం 16మంది లబ్ధిదారులకు 10లక్షల 72వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు, ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మెడికల్ కళాశాలల పేరుతో హడావుడి చేశారన్నారు. కానీ ఏ ఒక్కటి నిర్మించకుండా.. కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఇప్పుడు పీపీపీ మోడల్లో మెడికిల్ కళాశాలల నిర్మాణం చేపడితే ప్రైవేటు పరం చేస్తున్నారంటూ ప్రచారం

మిగతా 2లో

### జిల్లా నూతన కలెక్టర్‌గా ఓ.ఆనంద్ బాధ్యతల స్వీకరణ

జిల్లా కలెక్టర్‌కు ఆశీర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు ఆర్డీవోలువసంత బాబు, శ్రీనివాస్, కేశవ నాయుడు, కలెక్టరేట్ సెక్షన్ల సుపరింటెండెంట్లుయుగేశ్వరిదేవిరియాజుద్దీన్,వసంతలత,వివిధశాఖల జిల్లా అధికారులుపూల మొక్కలు, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## డ్రిప్ రైతులను ఆదుకోవాలి

కూడిన అమ్యూజ్‌మెంట్ హెరిటేజ్ పార్క్ ఏర్పాటు చేయాలని కోరారు. తద్వారా రాయలసీమ వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసి, ప్రాంతీయ ఆర్థికావృద్ధికి దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.తిమ్మంచెర్ల ఎఫ్‌సిఐ గోడౌన్‌ల వినియోగంరెండు వేల కుటుంబాల జీవనోపాధిని కాపాడేందుకు వినియోగించాలన్నారు. ఈ ఎఫ్‌సిఐ గోడౌన్ ను ప్రజా పంపిణీ వ్యవస్థ కోసం వినియోగించాలని కోరారు. దీంతో స్థానిక కార్మికులు ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడగలరన్నారు. అనంతపురంలో కార్గో ఎయిర్‌పోర్ట్ ను వెంటనే ఏర్పాటు చేయాలని ఎంపీ సూచించారు. దీని ద్వారా పండ్ల ఉత్పత్తి, వ్యవసాయపంటలు, పరిశ్రమల ఉత్పత్తులు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు వేగంగాచేరుకోవడమేకాక,ఉపాధిఅవకాశాలు పెరుగుతాయన్నారు. ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా అనంతపురం పట్టణంలో ఆధునిక అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు. దీని ద్వారా నీటి నిల్వలు, కాలుష్యం తగ్గి పట్టణం మరింత శుభ్రంగా, ఆరోగ్యకరంగా మారుతుందన్నారు.కాగాఈసమస్యలపైసీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు.



## వైసీపీ దుష్ప్రచారాలు నమ్మవద్దు..

మెదలు పెట్టారన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవల్ని ప్రజలకు మరింత దగ్గర చేసే విధంగా ప్రభుత్వం పని చేస్తుంటే దానిపై కూడా విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ వైద్య సేవలు అందక ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్టు చెప్పారు. ప్రజల ఆరోగ్యం విషయంలో ఈ ప్రభుత్వం ఎక్కడా రాజీ పడదని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

## పెనుగొండ వైసిపి చేనేత విభాగపు అధ్యక్షుడిగా జెడ్పిటిసి డిసి అశోక్

### సన్మానాలు అభినందనలతో ముంచెత్తిన వైసీపీ శ్రేణులు

**సోమందేపల్లి టౌన్ సెప్టెంబర్ 13 మనం న్యూస్ :** శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గ చేనేత విభాగ అధ్యక్షుడిగా డీసీ అశోక్ నీ నియమించారు మాజీ సిఎం జగన్, పెనుగొండ నియోజకవర్గం వైసీపీ సమన్వయ కర్త ఉష్రశ్రీ చరణ్. ఈ సందర్భంగా శనివారం సోమందేపల్లి పట్టణ అధ్యక్షుడు గోవి ందమ్మగారిశ్రీనివాసులు,ఉపాధ్యక్షుడుగట్టా మంజు ఆధ్వర్యం లో డీసీ అశోక్‌నివాసంలోఅశోక్‌నుఘనంగాపూల మాలలు సాలువలు కప్పి సన్మానించారు. వైసీపీ శ్రేణులు,గోవిందమ్మగారి శ్రీనివాసులు అశోక్ నీ శాలువాతో సన్మానించి పూల మాలలు వేసి అభినందించారు, అనంతరం వైసీపీ శ్రేణులు అశోక్‌కిస్వీట్‌తినిపించిఅభినందించారు.ఈకార్యక్రమంలో ఎంపిటిసి సాయి రాం, గూడూరురమేష్,మండలఉపాధ్యక్షుడుశ్రీరాములు, బండా శివ, ఎస్టిసెల్ మండలఉపాధ్యక్షుయుడు చంద్రనాయక్,వార్డు మెంబర్ మురళి,మండల కార్యదర్శులు ఆదినారాయణరెడ్డి, మహేష్,రఘునాథరెడ్డి, పాల్గొన్నారు...



# అక్రమ నిర్మాణం...చర్యలు శూన్యం

గుత్తికి వస్తాడు. విదేశాల నుంచి గుత్తికి వచ్చిన మొదటి రోజే ఆ పెద్దమనిషికి పెద్ద మొత్తంలో ముట్టజెప్పడం వీరి మోసాలకు నిదర్శనంగా నిలుస్తోంది. హుందాగా బ్యాంకింగ్ రంగంలో స్థిరపడిన డేవిడ్ నాయక్ కుమారుడు సైతం తండ్రి ప్రవర్తనపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. డేవిడ్ నాయక్ అక్రమార్జన కోసం ప్రధానంగా విరాళాలను సేకరించే ప్రయత్నం చేస్తాడు. ఇందుకోసం ప్రముఖులకు పుష్పగుచ్చాలు అందించే ఫోటోలు, నిరుపేదలకు నిత్యవసరాలు అందిస్తున్నట్లు ఫోటోలు దిగుతాడు. తాను పెద్ద సమాజసేవకుడిగా విదేశీయులను నమ్మించి బోల్తా కొట్టిస్తాడు. డేవిడ్ నాయక్ ప్రొఫైల్, నిరుపేదలకు సేవ చేయకపోయినా, సేవ చేసినట్టు డేవిడ్ నాయక్ సృష్టించిన నకిలీ ఫోటోలు, వీడియోలు డాక్యుమెంటరీలను చూసిన విదేశీయులు మోసపోతున్నారు. విదేశీయులను, విదేశీ సంస్థలను మోసం చేస్తున్న డేవిడ్ నాయక్ తో పాటు డబ్బుల కోసం అక్రమాలకు సహకరిస్తున్న పెద్దమనిషిపై కూడా చర్యలు తీసుకోవాలని గుత్తి పట్టణ యువకులు డిమాండ్ చేస్తున్నారు. డేవిడ్ నాయక్ వీసా, పాస్పోర్టులను రద్దు చేయాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు అనంతపురం నగరానికి చెందిన ఒక సామాజికవేత్త తెలిపాడు. డేవిడ్ నాయక్ అక్రమా



లకుసహకరిస్తున్నపెద్దమనిషిపైకూడా ప్రభుత్వానికి పూర్తి నివేదిక రూపంలో ఫిర్యాదు చేయనున్నారు. కబ్జా స్థలంలో పార్కు ఏర్పాటు చేయాలి.. కబ్జా చేసి విలాసవంతమైన ఇల్లు కట్టుకున్న డేవిడ్ నాయక్ పై చర్యలు తీసుకోవడంలో మున్సిపల్ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని పట్టణ ప్రజలు వాపోతున్నారు. డేవిడ్ నాయక్ ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి విలాసవంతమైన ఇల్లు కట్టుకున్నాడని పెద్ద ఎత్తున అధికారులకు ఫిర్యాదులు అందినప్పటికీ,సంబంధితఅధికారులుఇంటిని కూలగొట్టి స్థలాన్ని స్వాధీనం చేసుకోవడానికి వెనకడుగు వేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అధికారులకు పెద్ద ఎత్తున ముడుపులు ముట్టడంతోనే చర్యలు తీసుకోవడం లేదనే వదంతులు కూడా వినిపిస్తున్నాయి. డేవిడ్ నాయక్ అక్రమ మార్గాల్లో ఆస్తులు సంపాదించడంలో ఆరితేరాడని గుత్తి పట్టణంలో ప్రచారం జరుగుతుంది. తురకపల్లి రోడ్డు సర్వే నెంబర్ 465 లో అప్రూవల్ లేఅవుట్ నంబర్ 328/81 లక్షల విలువ చేసే మున్సిపాలిటీ ఓపెన్ స్పేస్ పబ్లిక్ పర్పస్ కోసం వదిలిన స్థలాన్ని డేవిడ్ నాయక్ కబ్జా చేసి ఇల్లు కట్టుకున్నాడు. ఈ విషయంపై ఇప్పటికే మునిసిపల్, రెవిన్యూ అధికారులకు చాలా ఫిర్యాదులు అందాయి. అయినా అధికారులుఎటువంటిచర్యలు తీసుకోకపోవడంతో అధికారులకు పెద్ద మొత్తంలో ముడుపులు ముట్టాయని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. మున్సిపల్ అధికారులు ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీ చట్టం 1965 లోని సెక్షన్ 189, 192, 194, 336, 360, 361 మరియు 365 కింద చర్యలు తీసుకొని 7 రోజుల లోపల అక్రమ కట్టడాన్ని తొలగిస్తామని కేవలం నోటీసు జారీ చేసి అతనిపై ఇంతవరకు నెలలు గడిచిన ఎలాంటి చర్య తీసుకోలేదు. వెంటనే అధికారులు స్పందించి అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని పట్టణ ప్రజలు కోరారు. ఈ స్థలంలో చిన్న పిల్లలు ఆడుకోవడానికి పార్కు ఏర్పాటు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని ఆ ప్రాంతానికి చెందిన తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ప్రభుత్వ సేవలను పారదర్శకంగా ముందుకు తీసుకెళ్తాం

విద్యాభ్యాసంకూడాఇదేప్రాంతంలో జరిగిందన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో రాబోయే వంద సంవత్సరాల శ్రీ సత్య సాయిబాబా జన్మదినోత్సవ వేడుకలను కూడా విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. కర్ణాటక రాష్ట్రానికి సమీపంలో ఉండి వెనుకబడిన శ్రీసత్యసాయి జిల్లాను అన్ని విధాల ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. వ్యవసాయ ఆధారిత జిల్లా అయిన సత్య సాయి జిల్లాలో పారిశ్రామిక రంగానికి కూడా ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. జిల్లాలో పరిశుభ్రత, నీటి సరఫరా, విద్యుత్, జల సంరక్షణ, ఆరోగ్యము విద్య తదితర ప్రధానమైన అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలియజేశారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మరింత సమర్థంగా అమలు చేసి ప్రజలకు చేరవేయడమే తన ముఖ్య లక్ష్యంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు, అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇస్తూ పారదర్శకంగా, బాధ్యతా యుతంగా పనిచేస్తానని, ప్రతి పౌరుడికి అవసరమైన సేవలను త్వరితగతిన అందించేందుకు కృషి చేస్తామని, సేవాభావంతో, పారదర్శకంగా పని చేస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు.పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులను, సిబ్బందిని పరిచయం చేసుకుని, పరిపాలనను సమర్థంగా నడిపేందుకు అందరూ సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఇంఛార్జి డిఆర్ఓ రామసుబ్బయ్య, ఆర్డీవోలు సువర్ణ, మహేష్, వివిఎస్ శర్మ, ఆనంద్ కుమార్, జిల్లా అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అందుబాటులో 4454 మెట్రిక్ టన్నుల యూరియా

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఉమా మహేశ్వరమ్మ

**అనంతపురం, సెప్టెంబర్ 13 మనంన్యూస్ ప్రతినిధి:** అనంతపురం జిల్లాలో ప్రస్తుతం 4454మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఉమా మహేశ్వరమ్మ తెలి పారు. వీటిలోవివిధ రైతు సేవా కేంద్రాల్లో 343 మెట్రిక్ టన్నులు, సొసైటీలలో 111 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్ల వద్ద 582 మెట్రిక్ టన్నులు, హోల్ సేల్ డీలర్లు, ఏపీ మార్కుఫెడ్ వద్ద 1710 మెట్రిక్ టన్నులు, కంపెనీ గోదాములలో 889 మెట్రిక్ టన్నులు, అలాగే రవాణా క్రింద 819 మెట్రిక్ టన్నులు మొత్తం జిల్లాలో 4454 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని ఆమె పేర్కొన్నారు. ఇఫ్కో కంపెనీ ద్వారా 1130 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రావడం జరిగిందన్నారు.. ఇందులో ఏపీ మార్కుఫెడ్ వారికి 580 మెట్రిక్ టన్నులు, సొసైటీలకు 220 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్లకు 330 మెట్రిక్ టన్నులు సరఫరా చేయబడిందన్నారు.వ్యవసాయ అధికారుల ద్వారా ప్రతి గ్రామము, ప్రతి రైతు సేవా కేంద్రం పరిధిలో యూరియా వాడకంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు.రానున్న రెండు రోజులలో ఆర్.సి.ఎఫ్ కంపెనీ ద్వారా 1470 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానున్నదన్నారు. ఇందులో ఏపీ మార్కుఫెడ్ వారికి 899 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్లకు 571 మెట్రిక్ టన్నులు సరఫరా చేయబడు తుందన్నారు. కనుక జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదని ఆమె పేర్కొన్నారు.

## సమన్వయంతో జిల్లాని ముందుకు నడిపించేందుకు కృషి చేస్తా : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం, కలెక్టరేట్ సెప్టెంబర్ 13 మనం న్యూస్ :**

అనంతపురం జిల్లా నూతన కలెక్టర్‌గా ఓ.ఆనంద్ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ముందుగా కలెక్టరేట్ కు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్‌కు డిఆర్ఓ ఏ.మలోల, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్ పూల మొక్కలను అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌కు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ దేవుని పటానికి నమస్కరించారు. తదనంతరం నూతన జిల్లా కలెక్టర్‌గా ఓ.ఆనంద్ పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఆతరువాతపంపనూరుశ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, పెన్న అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ కు ఆశీర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు ఆర్డీవోలు వసంత బాబు, శ్రీనివాస్, కేశవ నాయుడు, డీఎల్డిఓ విజయలక్ష్మి, కలెక్టరేట్ సెక్షన్లసుపరింటెండెంట్లుయుగేశ్వరి దేవి రియాజుద్దీన్, వసంతలత, వివిధ శాఖల జిల్లా అధికారులు పూల మొక్కలు, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు అనంతపురం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించడంజరిగిందని,ఇందుకుచాలా సంతోషంగా ఉందన్నారు. అనంతపురం చాలా చరిత్ర ఉన్న జిల్లా అని, ఇక్కడ రకరకాల సవాళ్లు ఉన్నాయని, రాయలసీమకు సంబంధించి కొంతవరకు నీటి, ఇతర సమస్యలు ఉంటాయని, ఇక్కడ హార్టికల్చర్, మైక్రో ఇరిగేషన్, తదితర రంగాల్లో మంచి పొటెన్షియల్ ఉంటుందని, ఇలాంటి విషయాలు అర్థం చేసుకున్న తర్వాత జిల్లాను ఏ మరింతముందుకుతీసుకెళ్ళేలా కృషి చేస్తామన్నారు. ఇంతకుముందుఇక్కడపనిచేయలేదని, రాయలసీమ జిల్లాల్లో మొదటిసారి పనిచేస్తున్నానని, జిల్లాని అర్థం చేసుకుని అందరిని సమన్వయం చేసి అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. నూతన జిల్లా కలెక్టర్ ని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు.

## తోపుదుర్తి భాస్కర్ రెడ్డి మృతి ఎంతో బాధాకరం

– కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి



**మడకశిర,సెప్టెంబర్ 13,మనంన్యూస్:** ఉమ్మడి అనంతపురము జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తోపుదుర్తి శ్రీమతి కవిత భర్త,నిబద్దతగల నాయకులు తోపుదుర్తి భాస్కర్ రెడ్డి గుండె పోటుతో మరణిం చడం ఎంతో బాధాకరమని మాజీమంత్రి,కాంగ్రెస్వర్కింగ్ కమిటి సభ్యులు రఘువీరారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.శనివారం అయన మృతుని స్వగృహం చేరుకుని పార్తివ దేహంనకు పూలమాల వేసి మౌనం పాటించి నివాళు అర్పించారు.భాస్కరరెడ్డి పవిత్రమైన ఆత్మకి శాంతి ప్రసాదించాలని అయన దేవుడిని ప్రార్థించారు. అనంతరం మాజీ జడ్పీ చైర్మన్ కవితను కలసి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.మనో ధైర్యంగా ఉండాలని ధైర్యం నింపారు.తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురము మాజీ ఎంపి,ఎమ్మెల్యే అనంతవెంకట రామిరెడ్డి,మడకశిర మాజీ ఎమ్మెల్యే కె.సుధాకర్,రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి,సేవామందిరం కెటి శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.



## నూతన జిల్లా కలెక్టర్‌కు ఘన స్వాగతం



**అనంతపురం, కలెక్టరేట్ సెప్టెంబర్ 13 మనంన్యూస్ :** జిల్లా నూతన కలెక్టర్ఓ.ఆనంద్శనివారంమధ్యాహ్నంఅనంతపురం చేరుకున్నారు. నగరం లోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో నూతన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ కు జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, తహసీల్దార్ హరికుమార్,ఆర్.అండ్.బిఎస్ఈమురళీకృష్ణ,రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్రఅధ్యక్షులుబొప్పరాజువెంకటేశ్వర్లు,ఏపీఆర్ఎస్ఏజిల్లా అధ్యక్షులు దివాకర్ బాబు, పూలమొక్కలు, పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.





## సరస్వతి విద్యమందిరం ప్రాథమిక పాఠశాల అదనపు గది నిర్మాణంకు విరాళం

దాత నాగరత్నమ్మను సన్మానించిన విద్యమందిరం కమిటీ సభ్యులు



**మడకశిర,సెప్టెంబర్ 13,మనంన్యూస్:** మడకశిర పట్టణంలోని సరస్వతి విద్యమందిరం ప్రాథమిక పాఠశాల అదనపు భవనం నిర్మాణంనకు మడక శిరకు చెందిన దివంగత ఇఎన్‌టి వైద్య నిపుణులు డాక్టర్ సిఏ సత్యనారాయణ జ్ఞాపకర్తం భార్య నగరత్నమ్మ తనవంతు బాధ్యతగా రూ 4లక్షలు విరాళం అందించారని సరస్వతి విద్యమందిరం కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత డాక్టర్ సిఏ సత్యనారాయణ శత జయంతోత్సవంసందర్భంగా పాఠశాల నూతన అదనపు భవనంను శనివారం దాతనగరత్నమ్మచేతులమీదుగాప్రారంభించడం జరిగిందన్నారు.ఈ సంద ర్భంగావిరాళంఅందించిననాగరత్నమ్మ కు విద్యమందిరం కమిటీ ఆధ్వర్యంలో శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు.వారి కుటుంబ సభ్యులకు సరస్వతి విద్యమందిరం పాఠశాల కమిటి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో విరాళం అందించిన దాత కుటుంబ సభ్యులు బాలాజీ,ఉమ,రవిశంకర్, లక్ష్మీదేవి. పాఠశాల కమిటి సభ్యులు సిఏ బధరినారాయణ,ఏఎస్ గోపాలక్రిష్ణ,జి.హనుమంతరెడ్డి, భయ్యన్న,కె.ఎన్ పురుషోత్తం,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



## సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు ఇండస్ట్రీయల్ సందర్శన



**గార్లదిన్నె సెప్టెంబర్ 13 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక ఏ.పి. మోడల్ స్కూల్‌లో పదవ తరగతి ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు పాఠశాల నందు ఇంటర్ విద్యార్థులకు ఒకేషనల్ విద్యను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యాంశంలో భాగంగా వృత్తి విద్యను అందిస్తున్నారు. నూతన విద్యా విధానం ప్రకారం జనరల్ సబ్జెక్టుతోపాటు ఒక వృత్తి విద్యను కూడా విద్యార్థులు నేర్చుకొని సమాజంలో నిరుద్యోగాన్ని తొలగించేందుకుగాను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు 2016 నుండి ఈ కొత్త వృత్తి విద్యలను 9వ, 10వ, , ఇంటర్ తరగతులకు పాఠ్యాంశముగా చేర్చారు. దీనిలో భాగంగా 2025బి26 ఇంటర్ విద్యార్థులకు సమగ్ర ఆధ్వ ర్యంలో ఇండస్ట్రీయల్ పరిశీలన కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ సతీష్, వొకేషనల్ ట్రైనర్ మాస్టర్ నిరంజన్ రెడ్డి నరసింహ మూర్తి నాగరత్న ఆధ్వర్యంలో విద్యార్థులు గార్లదిన్నె మండలంలోని రామక్రిష్ణ ఆన్ లైన్ సర్వీస్‌ని సందర్శించారు.ఏ.పి. మోడల్ స్కూల్ ప్రిన్సపాల్ లైనటువంటి యస్ . సతీష్ మాట్లాడుతూ తమ పాఠశాలలో రెండు ఒకేషనల్ విద్యలు కంప్యూటర్స్ విద్యను టెక్ టైల్స్ విద్యను ప్రభుత్వం వారుఅందిస్తున్నారని పిల్లలకు ఎంతో ఉపయోగ దాయ కంగా ఉంటుందని దీని ద్వారా పిల్లలు తమ కాళ్లపై తాము నిలబడేందుకు ఎంత దోహదపడుతుందని తెలియజేశారు...



## నిడగల్లు శ్రీ లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక పూజలు



**అమరాపురం,సెప్టెంబర్ 13 ,మనంన్యూస్:** అతి పురాతనమైన నిడగల్లు పుణ్యక్షేత్రం కొండలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి బాద్రపద మాసం శనివారం ప్రత్యేక పూజలు నిర్వహిం చినట్లు దేవాలయం ప్రధాన అర్చకులు హరీష్ భట్టర్ తెలిపారు.ఉదయం స్వామివారికి వివిధ అభిషేకములు జరిపి,ప్రత్యేక అలంకరణ చేసి,కుంకు మర్చనలుజరిపిమహమంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం గావించారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంతవాసులే కాక,కర్నాటక,ఉమ్మడి అనంతపురము జిల్లాలకుచెందినవివిధప్రాంతాల నుం చిఅధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మందలపల్లి సర్పంచ్ అశ్వర్థకు పరామర్శ

– వైసీపీ ఇంచార్జి ఈరలక్కప్ప



**గుడిబండ,సెప్టెంబర్ 13,మనంన్యూస్:** గుడిబండ మండలం,మందల పల్లి సర్పంచ్ అశ్వర్థ గత కొన్ని రోజుల నుండి జ్వరంతో బాధపడుతూ కర్ణాటక రాష్ట్రం తూముకూరు నగరం సిద్ధగంగ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స తీసు కుంటున్న విషయం తెల్సిందే.సదరు విషయం తెలుసుకున్న మడకశిర వైసిపి ఇంచార్జి ఈరలక్కప్ప తదితర వైసీపీ నాయకులు శనివారం సిద్ధగంగా అస్పత్రి చేరుకునిపరామర్శించారు.ఆరోగ్యపరిస్థితిపట్ల అడిగి తెలుసు కున్నారు.త్వరగా సంపూర్ణఆరోగ్యంతోకోలుకుని ప్రజల సేవకు అంకితం కావాలని వారు ఆకాం క్షించారు.అనంతరండాక్టర్లతోమాట్లాడిమెరుగైనవైద్య చికిత్స అందించా లని కోరారు.కార్యక్రమంలో మోరుబాగల్‌సర్పంచ్‌తిప్పేస్వామి,వైసీపీ మండల ప్రధా న కార్యదర్శి జంబులబండ పాండురంగప్ప,నాయకులుఈరన్న పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో అన్నదానం



**ఆత్మకూరు అక్టోబర్ 13 మనంన్యూస్ :** ఆత్మకూరు మండలం పంప నూరు గ్రామంలో కొండపై వెలసిన శ్రీ మలహొబిలేశ్వరుని లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో అన్నదాని కార్యక్రమం నిర్వహించారు బెంగళూరుకు చెందిన మోహన్ ప్రవీణ దంపతులు ఆర్థిక సహాయంతో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకులు వై కొత్తపల్లి రాజా రమేష్‌తెలిపారు. ఎమ్మెల్యేపరిటాలసునీతధర్మవరపు బాలాజీ ప్రత్యేక చొరవతో అన్నదానకార్యక్రమానికిదాతలుముందుకొస్తున్నారని అన్నదాన కార్యక్రమానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని గ్రామ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**ఆత్మకూరు సెప్టెంబర్ 13 మనంన్యూస్ :** అనంతపురంలో రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీత స్వగృహంలో శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పరిటాల సునీత చేతుల మీదుగా పంపిణీ చేశారు ఆత్మకూరుకు చెందిన అంకె కిష్టయ్య పంపనూరు అక్కమ్మ పి యాలేరుకు చెం దిన కొండూరు లక్ష్మీదేవి సనపకు చెందిన బలిజ ఆదిలక్ష్మి లకు సీఎంఆర్ఎఫ్ చెక్కులనుఅందజేశారుకార్యక్రమంలో అర్హులు టిడిపి నాయకులు పాల్గొన్నారు



# టీచర్ నుంచి కలెక్టర్ వరకు

– శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



**పుట్టపర్తి సెప్టెంబర్ 13 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్త ర్వులు జారీ చేసింది. కర్ణాటక రాష్ట్రానికి చెందిన చేతన్ 2024, జులై 10న శ్రీసత్యసాయి జిల్లా బాధ్యతలు చేపట్టారు. దాదాపు 14 నెలల పాటు సేవలు అందించారు. అంతకు ముందు ఇక్కడే జేసీగా చేసిన అనుభవం ఉండటంతోపరిపాలనలోతనదైన ముద్రవేసే ప్రయత్నం చేశారు. వీరి స్వస్థలం నాడ జిల్లా, కిర్లంపూడి, విద్యార్హత ఎంఏ, బీఈడీ,తొలి పోస్టింగ్ 1998లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఉపాధ్యాయు డిగా ఉద్యోగ జీవితం ప్రారంభించారు. 2003లో గ్రూప్–1కు హాజరైనా ఫలితాలు వెల్లడి కాలేదు. 2007లో సహాయ ఖజనా ధికారిగా ఎంపికయ్యారు. శిక్షణ పొందు తుండగా 2008లో గ్రూప్–1 కు ఎంపికై రాష్ట్రంలో 13 వనూతన పాల నాధికారి స్వగతం ర్యాంకు) సాధించారు.ప్రకాశం, భద్రాచలం, పాల్వంచ, శ్రీకాకుళం జిల్లాటెక్కలిలో ఆర్డీఓగాపని చేశారు.కుప్పం ప్రత్యేకాధికారిగా వ్యహరించారు. రాష్ట్ర గవర్నర్ వద్ద సంయుక్త కార్యదర్శిగా విధులు నిర్వహించారు. 2022 నుంచి పల్నాడు జిల్లా సంయుక్త కలెక్టరుగా కొనసాగారు.

# హనుమంతరెడ్డిని పరామర్శించిన వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య





**కళ్యాణదుర్గం టౌన్ సెప్టెంబర్ 13 మనం న్యూస్:** అనంతపురం మాధురి హాస్పిటల్‌లో జ్వరంతో చికిత్స పొందుతున్న అనంతపురం జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి ని పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు తెలియజేశాన మాజీ ఎంపీ పీఏసీ సభ్యులు కళ్యాణదుర్గం సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య మరియు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని పరామర్శించారు

# కలెక్టర్ టి.ఎస్.చేతన్ సహకారాన్ని మరువలేం

కలెక్టర్‌కు వీడ్కోలు పలికిన పరిటాల శ్రీరామ్



**ధర్మవరం సెప్టెంబర్ 13 మనం న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్‌గా పని చేసిన టి.ఎస్.చేతన్ అందించిన సహాయ సహకారాలను తాము మరువ లేమని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు.. కలెక్టర్ చేతన్ బదిలీ కావడంతో శనివారం పుట్టపర్తిలోని క్యాంప్ కార్యాలయంలో శ్రీరామ్ కలిశారు. కలెక్టర్ కు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఏడాది కాలంపైగా ఆయన జిల్లాకు విశేష సేవలందించారన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో ఏ సమస్య ఉందని చెప్పినా.. ఆయన వెంటనే స్పందించే వారన్నారు. చాలా సార్లు పలు సమస్యలపై తాను కలిసినప్పుడు ఆయన పలుకరించే తీరు, ప్రజా సమస్యలపై స్పందించే తీరు ఎంతో బాధ్యతగా ఉంటుందన్నారు. ప్రతి నిత్యం అందుబాటులో ఉండే కలెక్టర్‌గా చేతన్ నిలుస్తారన్నారు. ఆయన అందించిన సహకారాన్ని తాను ఎప్పటికీ మరువలేనన్నారు. అనంతరం శ్రీరామ్ కలెక్టర్ చేతన్ కు వీడ్కోలు పలికారు.

# అందరివాడు తోపుదుర్తి భాస్కర్ రెడ్డి

నివాళులర్పించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ. పుట్టపర్తి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యేలు.పలువురు మాజీ మంత్రులు



**అనంతపురం సెప్టెంబర్ 13 మనం న్యూస్ ప్రతినిధి:** వైసిపి నేత, మాజీ జడ్పీ ఛైర్పర్సన్ తోపుదుర్తి కవిత భర్త తోపుదుర్తి భాస్కర్ రెడ్డి ఆకస్మిక మృతికి రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రముఖులందరూ తీవ్ర సంతాపం తెలిపారు. శనివారం ఆయన నివాసంకు చేరుకొని తోపుదుర్తి భాస్కర్ రెడ్డి భౌతిక ఖాయంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధురారెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరద రాజులురెడ్డి,పి.సి.సిమాజీఅధ్యక్షులు ఎన్. రఘు వీరా రెడ్డి,మాజీ మంత్రులు పల్లె రఘునాథ రెడ్డి, మాలగుండ్లశంకరనారాయణ, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి,తాడిపత్రిమునిసిపల్ ఛైర్మెన్, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి, ధర్మవరం, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యేలు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి,కదిరి సిద్దారెడ్డి, నాయకులు మహాలక్ష్మి శ్రీనివాస్, తదితరులు హాజరై పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తోపుదుర్తి కవిత



కుటుంబసభ్యులనుపరామర్శించారు.కాగా ఆదివారం ఉదయం8గంటల నుండి అంతిమ యాత్ర ప్రారంభమవుతుందని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఆత్మకూరు మండలంతోపుదుర్తివ్యవసాయ క్షేత్రంలో అంతక్రియలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.







# డాక్టర్ అలేఖ్య ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**నల్లచెరువు సెప్టెంబర్ 13 మనం న్యూస్ :** మండలం వైద్యాధికారిణి డాక్టర్ అలేఖ్య ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని రాగన్నగారి పల్లి,ఉప్పార్లపల్లి గ్రామాలలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో విష జ్వరాలతో బాధపడుతున్న పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం గ్రామంలో ఫీవర్ సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో వైద్య చికిత్సలతో పాటు ప్రతి ఇంటిలో ఫ్రైడే ఫ్రైడే పాటించాలని సూచించారు. వారానికి మించి నీటిని నిలువ ఉంచుకోకూడదని తెలిపారు. దోమల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలన్నారు. గ్రామాలలో అక్కడక్కడ సాయంత్రం పూట వేపాకుతో పొగ వేసుకుంటే దోమలను నివారించవచ్చున్నారు. గ్రామంలో ఎక్కడా కూడా నిల్వ నీరు ఉండకుండా చూసుకోవాలన్నారు. గ్రామంలో ఎవరైనా జ్వరాలతో, మరి ఇతర వ్యాధులతో బాధపడుతుంటే వెంటనే సంబంధిత ఆశా కార్యకర్తకు తెలియజేసి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సి హెచ్ ఓ రామచంద్రారెడ్డి, పీహెచ్ ఎం భారతి, సూపర్వైజర్ సుధాకర్, మలేరియా సూపర్వైజర్ మహబూబ్ బాషా, హెల్త్ అసిస్టెంట్ ముస్తఫా,ఏఎన్ఎం యోగేశ్వరి, నరసమ్మ,ఆశా కార్యకర్తలు తదితర వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.




# ఉచిత సామూహిక వివాహాలకు దరఖాస్తుల ఆహ్వానం

**హిందూపురం సెప్టెంబర్ 13 (మనం న్యూస్) :** స్థానిక పట్టణంలో పాండురంగనగర్ లో గల శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ స్వామి వారి 100 వ జన్మదినోత్సవ వేడుకలలో భాగంగా వారి దివ్య ఆశీస్సులతో 26-10-2025 ఆదివారం జరుపబోవు ఉచిత సామూహిక వివాహ మహోత్సవములకు ఆసక్తి ఉన్న జంటలు ఈ క్రింది నంబర్లకు దరఖాస్తు చేసుకోవలెనని కమిటీ సభ్యులు తెలిపారు. ఆసక్తి గల జంటలు దిగువ తెలిపిన సెల్ నంబర్ లకు టి.ఎం. నాగరాజు -94412 68485,కె.వి. రామ్ కూమార్-9290075019,ఎస్.ఎ.అశ్విని రాజ్-99668 55886,పి.శ్రీకాంత్ -7660022285 అను నంబర్ల కమిటీ సభ్యులను సంప్రదించాలని సూచించారు. సూచన :- సామూహిక వివాహాలలో పెళ్ళి చేసుకొన్న జంటలు కూడా ప్రభుత్వ కళ్యాణ లక్ష్మి పథకానికి అర్హులు, వారే నమోదు చేసుకోవాలనీ పేర్కొన్నారు.



# ధర్మవరం చేనేతల కోసం కాంచీపురం స్టడీ టూర్ ప్రారంభం

మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలపై 45 మంది చేనేతల అధ్యయన యాత్ర - చేనేతల సంక్షేమమే మా ధ్యేయం - నియోజకవర్గం ఇంచార్జి హరీష్ బాబు




**ధర్మవరం, సెప్టెంబర్ 13 మనంన్యూస్ :** ధర్మవరం చేనేతలకు మరొక గొప్ప అవకాశాన్ని అందిస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు 45 మంది చేనేతకారులు కాంచీపురం హ్యాండ్‌లూమ్ క్లస్టర్ స్టడీ టూర్ కోసం శుక్రవారం రాత్రి బయలుదేరారు. ఈ స్టడీ టూర్ ద్వారా చేనేత కళాకారులు కొత్త సాంకేతికతలు, మార్కెట్ ధోరణులు, డిజైన్ వైవిధ్యం, ఉత్పత్తి పద్ధతులను నేర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో ధర్మవరం చేనేత పరిశ్రమను మరింత అభివృద్ధి చేయడానికి ఉపయోగపడనుంది. ఈ పర్యటనలో చేనేతలతో పాటు హ్యాండ్‌లూమ్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ రామకృష్ణ కూడా పాల్గొంటున్నారు. చేనేత కళాకారులు ఎటువంటి ఇబ్బందిలేకుండా పర్యటన చేయడానికి బస్సు సహా అన్ని సౌకర్యాలను మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా ఏర్పాట్లు చేశారు. ధర్మవరం కొత్తపేట అంజనేయస్వామి గుడి వద్ద నుంచి బస్సును నియోజకవర్గఇంచార్జ్‌హరీష్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ధర్మవరంచేనేతలకు త్వరలో ప్రారంభమయ్యే మెగా హ్యాండ్‌లూమ్ క్లస్టర్ అభివృద్ధికి ఈ స్టడీ టూర్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. కాంచీపురం హ్యాండ్‌లూమ్ క్లస్టర్‌లో జరుగుతున్న ఆధునిక విధానాలను పరిశీలించి, అక్కడి అనుభవాన్ని సొంతం చేసుకుని, ఇక్కడి చేనేత పరిశ్రమను బలోపేతం చేయాలని మంత్రి సూచించారు. తిరిగి వచ్చిన తరువాత, మంత్రి స్వయంగా చేనేతలతో సమావేశమై,వారిఅభిప్రాయాలు, సూచనలు తెలుసుకుని, ధర్మవరం చేనేత రంగ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలుసిద్ధం చేస్తారని హరీష్ బాబు అన్నారు. ధర్మవరం చేనేతలకు కొత్త దిశగా మార్గనిర్దేశం చేయగల ఈ టూర్, రాష్ట్ర ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబిస్తూ చేనేత రంగ పునరుజ్జీవనానికి తోడ్పడనుందని హరీష్ బాబు పేర్కొన్నారు.

# అభివృద్ధికి ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలి

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం, కలెక్టరేట్ సెప్టెంబర్ 13 మనంన్యూస్** : జిల్లా అభివృద్ధికి ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ల కాన్ఫరెన్స్ నేపథ్యంలో ఆయా శాఖల పరిధిలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. గత కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆయా శాఖల పరిధిలో వచ్చిన సమస్యలకు సంబంధించిన వివరాలను తెలపాలన్నారు. రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తే తప్ప పరిష్కారం కాదు అనే సమస్యలను తెలపాలని సూచించారు. జిల్లాలో యూరియాకు సంబంధించి రోజు ఎంత డిమాండ్ ఉంది, ప్రస్తుతం సాగు జరుగుతోందా, రోజు ఎంత అవసరమవుతుంది, రైతు సేవ కేంద్రాలు పిఏసిఎస్ సొసైటీల ద్వారా యూరియాను అందిస్తున్నారా, వ్యవసాయ, ఉద్యాన శాఖల పరిధిలో సచివాలయాలలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లు ఎంతమంది ఉన్నారు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో సత్యసాయి త్రాగునీటి పథకంకు సంబంధించిన సమస్యలు ఏమున్నాయి, ప్రస్తుతం అమలు జరుగుతోందా అంటూ అడిగి తెలుసుకున్నారు. ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అనంతరం మధ్యాహ్నం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల గురించి జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, తదితరులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు సంబంధించిన నోట్స్ శనివారంలోపు తయారుచేసి ఆయా శాఖల అధికారులు అందించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓ కేశవనాయుడు, సీపీఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిపిఓ నాగరాజు నాయుడు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, బిసి కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, మార్క్ ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డీఈవో ప్రసాద్ బాబు, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఎన్ఐసి డీఐవో రవిశంకర్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, హార్టికల్చర్ డీడి ఉమాదేవి, ఏటీఎంఐపి పిడి రఘునాథ్ రెడ్డి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మనాయక్, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, డిటిసి వీర్రాజు, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, ఐసిడిఎస్ పిడి నాగమణి, జిల్లా మిషన్ వాత్సల్య మిషన్ శక్తి కోఆర్డినేటర్ డా.బి.ఎన్ శ్రీదేవి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నూతన జిల్లా కలెక్టర్‌ను కలిసిన జిల్లా అధికారులు







**అనంతపురం, కలెక్టరేట్ సెప్టెంబర్ 13 మనం న్యూస్ :** అనంతపురం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో శనివారం నూతన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ను వివిధ శాఖల జిల్లా అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు, పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిపిఓ నాగరాజు నాయుడు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, బిసి కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్శ్రీనివాసరావు,మార్క్ ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డీఈవో ప్రసాద్ బాబు, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఎండోమెంట్ ఈసీ తిరుమలరెడ్డి, సీపీఓ అశోక్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ సిబ్బంది ఉన్నారు.













# కక్షిదారులకు రాజీమార్గం ఎంతో ఉత్తమం

## – అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ


**హిందూపురం సెప్టెంబర్ 13 (మనంన్యూస్):** కేసుల పరిష్కారంలో రాజీమార్గం ఎంతో ఉత్తమమని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. శనివారం స్థానిక అదనపు జిల్లా జడ్జి కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్, ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్యలతో కలిసి జాతీయ మెగా లోక్ అదాలత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కక్షలు, కార్పణ్యాల జోలికి వెళ్లకుండా రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్నపాటి గొడవలు, తగాదాలు, ఆర్థిక లావాదేవీలు, బ్యాంకు కేసులను సామరస్యంగా ఇరువర్గాలు చర్చించుకుని పరిష్కరించుకోవాలన్నారు. తద్వారా కక్షిదారులు వ్యయంప్రయాసాలకు గురి కావాల్సిన అవసరం ఉండదన్నారు. ఇందులో భాగంగా మూడు బెంచ్ లను ఏర్పాటు చేసి 95 కేసులను పరిష్కరించారు. రెండు క్రిమినల్ అప్పీళ్ల ద్వారా బాధితుడికి రూ. 4 లక్షలు అందజేశారు. అదే విధంగా రూ.29,90,000 వ్యయం చేసే 8 సివిల్ కేసులను పరిష్కరించారు. 6 చెక్ బౌన్స్ కేసులను పరిష్కరించి బాధితులకు రూ.48,90,000 ఇప్పించారు. ఒక డీవీసీ కేసు ద్వారా బాధితురాలికి రూ.5 లక్షలు అందజేశారు. దీనికి తోడు 59 మద్యం కేసులను పరిష్కరించి రూ.2,56,985 అపరాధ రుసుం విధించారు.



అలాగే8బ్యాంకుకేసులనుపరిష్కరించి రూ.3,37,029 బ్యాంకులకు జమ చేయించారు. రెండు చిన్నపాటితగాదాకేసులను పరిష్కరించి రూ.3500 జరిమానా విధించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కక్ష దారులకు, న్యాయస్థానాల సిబ్బంది న్యాయవాదులకుబోధనసౌకర్యంకల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ నగేష్, లోక్ అదాలత్ సభ్యులు సిద్దు,రవిచంద్ర,సంతోషికుమారి, మురళి, కళావతి, యూసుఫ్ లతోపాటు న్యాయవాదులు, లోక్ అదాలత్ హేమావతి తదితరులు పాల్గొన్నారు.

# లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి





**హిందూపురం సెప్టెంబర్ 13 (మనంన్యూస్):** శ్రీ సత్యసాయి జిల్లా లేపాక్షి మండలం లేపాక్షి గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ వీరభద్ర స్వామి దేవాలయమునకు శనివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి మరియు అనంతపురంజిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి జస్టిస్‌జి.రామకృష్ణ ప్రసాద్ ఆలయాన్ని సందర్శించారు. వీరికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి నరసింహ మూర్తి ఆలయ మర్యాదలతో సత్కరించినారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిల్లా అదనపు జడ్జ్ కెంపెల్ల శైలజ,పెనుకొండఆర్డిఓ ఆనంద్ కుమార్, లేపాక్షి తహశీల్దారు జి. సౌజన్యలక్ష్మి ,హిందూపురం రూరల్ సీఐ కె జనార్ధన్ తది తరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి వద్ద, ఆశ్రమంలో విద్యార్థులకు, పేదలకు అన్నదానం



**అనంతపురం, సెప్టెంబర్ 13, మనంన్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ "పుట్టినిల్లు" ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు, అలాగే అంబేద్కర్ భవన్ వెనకవైపు ఉన్న గురు సదన్ ఆశ్రమం నందు విద్యార్థులకు ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి అన్నదానం చేసారు. ట్రస్ట్ సభ్యులు కీర్తిశేషులు ఎం.బాలరంగప్ప 5వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు శ్రీ ఎం.శివారెడ్డి, వారి కుటుంబ సభ్యుల సహకారంతో అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్. ఎస్.నిర్మలమురళి మాట్లాడుతూ పేదలకు ఏదో ఒక రూపంలో సేవ చేయడం ద్వారా పుణ్యం వస్తుందన్నారు. సంపాదించిన సంపదలో కొంత ధనం అవ సరంలో ఉన్న వారికి వినియోగించడం గొప్ప విషయం. ఇవాళ ఆసుపత్రి వద్ద పేదలకు, విద్యార్థులకు మొత్తం 150 మందికి అన్నదానం చేయ డం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లల ఆకలి తీర్చటానికి ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శ్యామల, పి.వెంకటలక్ష్మి, సదాశివ, లక్ష్మీనారాయణ, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

# రాప్తాడులో రైతులకు యూరియా పంపిణీ

**రాప్తాడు, సెప్టెంబర్ 13,మనంన్యూస్:** మండలంలోని రాప్తాడులో శనివారంవ్యవసాయశాఖ అధికారులు రాప్తాడు, గంగులకుంట,రామినేపల్లి రైతులకు శనివారం యూరియా పంపిణీ చేశారు. వ్యవసాయ అధికారి కృష్ణ చైతన్య మాట్లాడుతూ రైతులకు 280 బస్తాలు యూరియా సరఫరా చేసామన్నారు. రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగు చేసి రెట్టింపు ఆదాయం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అల్తాఫ్ అలీ ఖాన్ సహాయ వ్యవసాయ సంచాలకులు,మండల కన్వీనర్ పంపు కొండప్ప, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గంగుల కిష్టప్ప,మండల ఉపాధ్యక్షుడు జూటూరు రామకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ శివ, ఏఈఓ సుజిత, గిరిధర్, గంగరాజు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్‌కు స్వాగతం పలికిన అధికారులు



**పుట్టపర్తి సెప్టెంబర్ 13 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లాకు నూతనంగా ఎన్నికైన కలెక్టర్ శ్యాం ప్రసాద్ శనివారం పుట్టపర్తి లోని ప్రశాంతి నిలయం లోని శాంతిభవన్ చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ కు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఇంఛార్జి డిఆర్వో ఎం.రామ సుబ్బయ్య, ఆర్డీవోలు సువర్ణ, మహేష్, వివిఎస్ శర్మ, తహసీల్దార్ కళ్యాణ చక్రవర్తి, తదితరులు పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు





# పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలి

– జీవో నెంబర్ 77 రద్దుచేయాలి – పిఎస్‌యు జాతీయ అధ్యక్షులు షఫీఉల్లా




**అనంతపురం సెప్టెంబర్ 13 మనం న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు షఫీ ఉల్లా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం కడపలో జరిగిన పి.ఎస్. యు. రాష్ట్ర కమిటీ సమావేశంలో అనంతపురంకు చెందిన షఫీ ఉల్లా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, బీఈడీ, ఎంబీఏ, ఎంసీఏ, ఇంజనీరింగ్ తదితర ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులందరికీ గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న 6,400 కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమా ండ్ చేశారు. జీవో నెంబర్ 77 ను రద్దు చేసి ఉన్నత విద్యను ప్రోత్సహించే విధంగా ప్రతి ఒక్క విద్యార్థికి స్కాలర్షిప్‌లు, ఫీజు రీ ఎంబర్స్మెంట్లు అందించాలని కోరారు. విద్యా సంవత్సరం పూర్తీ చేసుకున్న లక్షలాది మంది విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు కాలేజీలలోనే ఉన్నాయన్నారు. ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యాసంస్థల యాజమాన్యాలు అంటున్నాయన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీ ఎంబర్స్మెంట్, స్కాలర్షిప్‌లు విడుదల చేయాలన్నారు. విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఫీజుల సాధన కోసం ఉద్యమించాలని రాష్ట్ర కమిటీ సభ్యు లకు ఆయన పిలుపునిచ్చారు. పి.ఎస్. యు.రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు రు. 2500 లకు పెంచి ప్రతి నెల విడుదల చేయాలని కోరారు. అలాగే అద్దె భవనాల్లో నడుస్తున్న హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. భవిష్యత్ లో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పి.ఎస్.యు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహి స్తామని తెలిపారు. సమావేశంలో పిఎస్యు రాష్ట్ర కార్యదర్శి జానకిరామ్,కమిటీ సభ్యులు గోపి, సురేష్, అయ్యన్న, సురేంద్ర, సుధీర్, శివ,సాయి,కాశీ పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఫిరోజా బేగం

**పుట్టపర్తి సెప్టెంబర్ 13 మనం న్యూస్ :** పుట్టపర్తి మండల పరిధిలోని యనమలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఫిరోజా బేగం ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం పుట్టపర్తి, ఎ నములపల్లి అర్బన్ హెల్త్ సెంటర్ను ఆమె తనికి చేశారు. అనంతరం కోవెలగట్టుపల్లి అంగన్వాడి కేంద్రంలో టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. కేంద్రానికి వచ్చిన గర్భవతులు బాలింతల పౌష్టికాహారం ఏ విధంగా అందుతోందని ఆరా తీశారు. యనమల పల్లి పుట్టపర్తి ఆరోగ్య కేంద్రాల్లో రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి వ్యక్తి ఆధార్ కార్డులను తీసుకొని రావాలని సూచించారు. వారి పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. టీకాల నిర్వహణ గది టీకాల పెట్టెలను పరిశీలించారు. అనంతరంవైద్యులతో సమావేశం నిర్వహించి ఆసుపత్రికి వచ్చిన రోగులను ఏ ఏ వ్యాధితో వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. జ్వరంతో ఉన్న ఒక వ్యక్తిని పరిశీలించి ఎలాంటి జ్వరము,అని పరిశీలించారు.



ఎక్కువ శాతం బీపీ షుగర్ పరీక్షలకు వచ్చినట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిహెచ్ ఓలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ముని చంద్రిక ,వన్నప్ప, శివరాం, ఆరోగ్య వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్త జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టు ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి

**పుట్టపర్తి సెప్టెంబర్ 13 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా కోర్టు భవనాల నిర్మాణానికి స్థలాన్ని శనివారం రాష్ట్ర హైకోర్టు జడ్జి, జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. పుట్టపర్తి కి అతి సమీపంలో మామిళ్ళకుంట క్రాస్ సమీపంలో ఉన్న పది ఎకరాల భూమిలో కోర్టు భవనాలను నిర్మించ తలపెట్టారు. జిల్లా కోర్టు , ఇతర కోర్టుల కు సంబంధించి భూమిని రాష్ట్ర హైకోర్టు జడ్జి జి రామకృష్ణ ప్రసాద్, శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ శనివారం పరిశీలించారు. కొత్తచెరువు -పుట్టపర్త ప్రధాన రహదారిలో జిల్లా పట్టు పరిశ్రమ శాఖ కార్యాలయం ఎదురుగా ఉన్న 10 ఎకరాల భూమిలో



జిల్లా కోర్టుతో పాటు ఇతర కోర్టుల నిర్మాణాన్ని చేపట్టాలని ఇటీవల ప్రభుత్వం నిర్ణయించిందని . ఇందుకు సంబంధించి భూమిని పరిశీలించారు. ఒకే చోట అన్ని కోర్టుల నిర్మాణం చేపట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని శ్రీ సత్య సాయి జిల్లా ప్రజలకు అనుకూలంగా ఉండే విధంగా జిల్లా కోర్టుతో పాటు అన్ని కోర్టులు ఒకే ప్రాంతంలో నిర్మించడం వల్ల ప్రజలకు అన్ని విధాల సౌకర్యంగా ఉంటుందని ప్రభుత్వం భావించి ఇక్కడ పది ఎకరాల స్థలాన్ని ఎంపిక చేసింది. శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రం పుట్టపర్తి ఏర్పాటు అయినా ఇంతవరకు జిల్లా కోర్టు ఏర్పాటు కాలేదు. మొత్తము కోర్టుల నిర్మాణానికి కావలసిన భూమిని ఇప్పటికే చదును చేసి రెవిన్యూ అధికారులు సిద్ధం చేశారు. ప్రధాన రహదారికు అనుకున్న ఈ ప్రాంతంలో అన్ని కోర్టుల నిర్మాణం జరిగితే జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. త్వరలోనే ఇక్కడ కోర్టుల నిర్మాణం పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

## చందకచర్ల శ్రీ ఆంజనేయ స్వామికి వెన్నతో ప్రత్యేక అలంకరణ



**మడకశిర,సెప్టెంబర్ 13,మనంన్యూస్:** మడకశిర మండలం,పంచాయతీ కేంద్రమైన చందకచర్ల శ్రీ ఆంజనేయ స్వామికి బాద్రపద మాసం శనివారం వెన్న పసుపుతో ప్రత్యేక అలంకరణ చేసి విశేష పూజలు నిర్వహించినట్లు దేవాలయం అర్చకులు తెలిపారు.ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకములు జరిపి,ప్రత్యేక అలంకరణ చేసి,నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం వినియోగించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులే కాక చందకచర్ల గ్రామ చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీ.ఎస్ చేతన్ ను సత్కరించిన జనసేన నేత మధుసూదన్ రెడ్డి



**ధర్మవరం సెప్టెంబర్ 13 మనంన్యూస్ :** బదిలీ అయిన సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్ ను జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి సత్కరించారు. శనివారం ఆయన పుట్టపర్తి లోని జిల్లా కలెక్టర్ కార్యాల యానికి వెళ్లి బదిలీ అయిన కలెక్టర్ చేతన్ ను సన్మానించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి కలెక్టర్ చేతన్ చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. కలెక్టర్ అందించిన సేవలను ఆయన కొనియాడారు.

## పేదల ఆరోగ్య భద్రతపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ...పేదలను ఆర్థికంగా ఆదుకుంటాం

- ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నలుగురు లబ్ధిదారులకు రూ.2,03,969ల ఆర్థిక చెక్‌ను అందజేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**పుట్టపర్తి సెప్టెంబర్ 13 మనం న్యూస్ :** పేదల ఆరోగ్య భద్రతపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. అనంతపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పుట్టపర్తి నియోజకవర్గానికి సంబంధించిన నలుగురు లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రూ. 2,03,969 ల ఆర్థిక చెక్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.నియోజకవర్గానికిచెందిన ఇరగరాజు పల్లి శకుంతలమ్మా రూ.17150 లు, ఊటకూరు మల్లమ్మ కు రూ.30,323 లు,నల్లమాడ మండలం యర్రవంకపల్లి అన్నం నరసింహులు రూ.51300 ,ఓడి చెరువు మండలం సున్నం పల్లికి చెందిన వంశీకృష్ణ రూ.1,05196 ల ముఖ్యమంత్రి ఆర్థిక సహాయ నిధి చెక్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయ మని పేర్కొన్నారు. పేద ప్రజల ఆరోగ్య భద్రత విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అండగా ఉంటారని తెలిపారు. పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## హిందూ మహా గణపతి నిమజ్జనం శోభయాత్రలో హలుకూరు కాంతారాజు



**అమరాపురం,సెప్టెంబర్ 13,మనంన్యూస్:** మండల కేంద్రమైన అమరాపురం పట్టణంలోని హిందూ మహా గణపతి శోభయాత్రలో వైఎస్ఆర్సిపి బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు హలుకూరు కాంతారాజు పాల్గొన్నారు.ఈ సందర్బంగా ప్రత్యేక పూజలు జరిపించి మహా మంగళ హారతి,తీర్థ ప్రసాదం స్వీకరించారు.శ్రీ వరసిద్ధి వినాయక సేవాసమితి అద్వర్యంలో కాంతారాజుతో పాటు నాయకులకు కాషాయం కండువా వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకుడు సోమనాథ రెడ్డి,మండల కన్వీనర్ త్రిలోక్, అగళి మండలం ఇనగలూరు సర్పంచ్ నటరాజు,వైసీపీ నాయకుడు రొళ్ల మండలం హనుమంతనపల్లి రామకృష్ణ రెడ్డి,బసవనపల్లి వైసీపీ నాయకులు పాండురంగప్ప,శివన్న తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి దేవస్థానమునకు పాదయాత్ర ప్రారంభం



**చెన్నేకొత్తపల్లి సెప్టెంబర్ 13 మనంన్యూస్ :** తిరుపతి వెంకటేశ్వర స్వామి దేవాలయమునకు శనివారం చెన్నేకొత్తపల్లి మండలానికి అతి సమీపాన ఉన్న కనుమ వెంకటేశ్వర స్వామి దేవాలయము నుండి పాదయాత్ర ప్రారంభమైనది. పాదయాత్ర అనేది అనాది కాలం నుంచి వస్తున్నటువంటి సంప్రదాయం, పాదయాత్రలో భక్తులు అన్ని అనుకూనాలు ఉన్నప్పటికీ కూడా అనారోగ్యంగా ఉండి ఆరోగ్యం, మొక్కుబడి చెల్లించుకోవడం కోసం, దేవుని అనుగ్రహం పొందటానికి, పుణ్యక్షేత్రాలకు వెళ్లే పాదయాత్ర విశేషమైన ఫలితం ఇచ్చే విధంగా ఉంటుంది సంపూర్ణంగా భగవంతునిపై మనసు ఉంచి, భగవంతుని నామాన్ని స్మరిస్తూ, భక్తితో పాదయాత్ర చేయటం అనేటటువంటిది విశేషం , పాదయాత్ర చేసే భక్తులకు ఆయా గ్రామాలలో సాక్షాత్ భగవత్ స్వరూపులుగా,సేవకులుగా భావించి అన్న పాలయాలు తగిన వసతులను కల్పించడం పుణ్య కార్యంగా భావిస్తూ ఉంటారు. పాదయాత్ర చేసే భక్తులకు సత్ఫలితానిస్తుంది. గత 14 సంవత్సరముల నుండి చెన్నేకొత్తపల్లి మండల కేంద్రము నుండి తిరుమల కు పాదయాత్ర నిర్వహించడం జరుగుతుంది.

## వైయస్సార్సీపి ఇంటెలెక్చువల్ విభాగం అధ్యక్షుడిగా గోపాల్ రెడ్డి

**పెనుకొండ సెప్టెంబర్ 13 మనంన్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం వైయస్సార్సీపి ఇంటలెక్చువల్ విభాగం అధ్యక్షుడిగా కొండంపల్లి గ్రామానికి చెందిన చెన్నమ రెడ్డి గోపాల్ రెడ్డిని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పెనుకొండ నియోజ కవర్గంలో కష్టపడిన వైఎస్ఆర్సిపి కార్యకర్తలను గుర్తించినందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, సత్యసాయి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్‌కి మరియు నియోజకవర్గ వైయస్సార్సీపి నాయకులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని, నాపై నమ్మకం ఉంచి ఈ పదవిని కేటాయించి నందుకు పార్టీ అభివృద్ధి కోసం కష్టపడతానని తెలిపారు.



# అంగరంగా వైభవంగా హిందూ మహా గణపతి నిమజ్జనం శోభయాత్ర

- సాంప్రదాయ వేషాధారణలతో నృత్యం డీజే పాటలతో కేరింతల నడుమ
- ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం



**అమరాపురం,సెప్టెంబర్ 13,మనంన్యూస్:** మండల కేంద్రమైన అమరాపురం పట్టణంలో ఆగస్టు 27న బుధవారం వినాయక చవితి పండుగాను పురస్కరించుకుని శ్రీ వరసిద్ధి వినాయక సేవా సంఘం ఆధ్వర్యంలో పాత పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన హిందూ మహా గణపతికి గత 18 రోజులుగా రోజువారీగా ప్రత్యేక పూజలు జరిపించి, ఇదే నెల 7న ఆదివారం రాత్రి హిందూ సనాతన దార్మిక ప్రాఖ్యత ఉపన్యాసకురాలు హారిక మంజునాథ్ ఉపన్యాసం,జబర్దస్త్ బృందం వారి హాస్యం డ్యాన్స్ పోగ్రామ్, వివిధ భక్తి,సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి శనివారం హిందూ మహా గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళ హారతి,తీర్థ ప్రసాదం వినియోగించారు. శ్రీ వరసిద్ధి వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదం చేపట్టారు. అనంతరం గణపతి ప్రతిమను ఊరేగింపుగా శోభయాత్ర కేరళ వారి సంగీత మేళా తాళలతో సాంప్రదాయ నృత్యలతో,డీజే డాన్సలతో అత్యంత వైభవంగా పట్టణంలోని ప్రధాన వీదుల గుండా శ్రీ చోళ మాంభ దేవాలయం రోడ్డు మీదుగా భారీ ఎత్తున భక్తులతో ఊరేగింపుగా శోభ యాత్ర ప్రశాంతంగా రాత్రి అమరాపురం చెరువులో హిందూ మహా గణపతిని నిమజ్జనం చేసారు. పట్టణంలో ఎలాంటి అవంచనియా సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్ఐ ఇషాక్ బాష,ఏఎస్ఐ రామాంజినేయులు ఆధ్వర్యంలోతమపోలీస్‌సిబ్బందితో గట్టి బందోబస్తూ చేపట్టారు.ఈ కార్యక్రమంలో శ్రీ వరసిద్ధి వినాయక సేవా సమితి నిర్వాహకులు,హిందూ మహాగణపతి ఉత్సవ కమిటీ సభ్యులు ఈ ప్రాంత వాసులే కాక కర్ణాటకలోని వివిధ ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు,ప్రజలు పాల్గొన్నారు.







## ఆటో డ్రైవర్లకు రు.15వేలు ప్రకటించిన సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**అనంతపురం సెప్టెంబర్ 13 మనంన్యూస్ప్రతినిధి :** ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర పథకం క్రింద యేటా రు. 15వేల చొప్పున ఆర్థిక సాయాన్ని అందిస్తుండడం హర్షణీయమని టి.ఎన్.టి.యు.సి నేతలు అన్నారు. శనివారం అనంతపురం నగరంలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి టి.ఎన్.టి.యు.సి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు పాలాభిషేకం చేసారు.ఆటో కార్మికులకు వాహన మిత్ర పథకం ద్వారా దసరా కానుకగా పండుగ రోజున 15వేల రూపాయల చొప్పున అందజేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం వేదికగా ప్రకటించడం సంతోషదాయకమన్నారు. టి.ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మీనరసింహులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్లు నగరంలోని ఎన్టీఆర్ విగ్రహం ఎదుట రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్, దగ్గుపాటి ప్రసాద్ ఫోటోలను పైకెత్తి నృత్యాలు చేస్తూ తమ ఆనందాన్ని వెలుబుచ్చారు. ఈ సందర్భంగా పోతుల లక్ష్మీనరసింహులు మాట్లాడుతూ నగరంలో యువగళం పాదయాత్రలో నారా లోకేష్ కు కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఆటో కార్మికులు వినతి పత్రాన్ని సమర్పించి ఆదుకోవాలని కోరడం జరిగిందన్నారు. స్పందించిన లోకేష్ ఆటో కార్మికులను ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. హామీని కూటమి ప్రభుత్వం నేడు నెరవేర్చడం జరిగిందని తెలిపారు. కార్మికుల కష్టాలను, కన్నీళ్లను తుడిచే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఆయన కొనియాడారు గత వైసిపి పాలనలో అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి పదివేల రూపాయలు కుడిచేత్తో ఇస్తూ, లిక్కర్, డీజిల్,పెట్రోల్ వాటితో ఎడమచేత్తో లాగేసుకోవడం జరిగిందని తెలిపారు.జగన్ పర్యటనలలో కార్మికులు,కర్షకులు వెళితే తమ వాహన చక్రాల కింద తలలు తెగిపడినప్పటికీ పట్టించు కోకుండా కర్తశత్వంతో ముందుకు పోవడం దుర్మార్గమని అన్నారు. కూటమి ప్రభు త్వంలో 14 నెలలుగా ఆటో డ్రైవర్లు ఆనందంగా తమ జీవితాలను గడపడం జరుగుతుందని అన్నారు. నాసిరకం మద్యం అమ్మి ఆటో డ్రైవర్ల ఆరోగ్యాలను పాడుచేసిన వైసిపి పాలనకు చరమ గీతం పాడి, కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వ దించడం ఆటో కార్మికుల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేష్, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పి.ఎల్.ఎన్.మూర్తి, ఆటో డ్రైవర్లు శబ్రు, రాజు, ఖాసీం, సోము, శ్రీరాములు, చాంద్, షేక్షావలి, గోపి, మురళి పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

### నియోజకవర్గం ఇంచార్జి హరీష్ బాబుకు వినతిపత్రం అందజేసిన ఏపిటిఎఫ్ నాయకులు

**ధర్మవరం, సెప్టెంబర్ 13 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా ధర్మవరం మండల, పట్టణ శాఖల ఆధ్వర్యంలో మూడవ రోజైన శనివారం ఉపాధ్యాయుల ఆందోళన కొనసాగింది. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అందుబాటులో లేకపోవడంతో నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబుకు ఏ.పి.టి.ఎఫ్ నాయకులు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఏ.పి.టి.ఎఫ్ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడిచినప్పటికీ ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. వెంటనే 12వ పీఆర్సీని ప్రకటించాలని, అంతర వేతన భత్యం ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డి.ఏలను విడుదల చేయాలన్నారు. సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేసి ఓ.పి.ఎస్ అమలు చేయాలన్నారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులను చెల్లించాలన్నారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈ.హెచ్.ఎస్) పరిమితిని రు. 25 లక్షలకు పెంచాలన్నారు. అసిస్టెంట్ బుక్స్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమస్యలపై స్పందించిన హరీష్ బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు రాష్ట్రానికి వెన్నెముక వంటి వారన్నారు. వారి సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ మొదటి కర్తవ్యమన్నారు.కానీ16 నెలలు గడిచినా ఈ న్యాయమైన డిమాండ్లను పక్కన పెట్టడం చాలా అన్యాయమన్నారు. బీజేపీ తరఫున తాను ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకుంటున్నా నన్నారు. ఈ వినతి పత్రాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తక్షణమే తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించడానికి చర్యలు చేపట్టేలని తాను మంత్రిని కోరుతానన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగుల హక్కులు కాపాడేందుకు, న్యాయం జరిగే వరకు తమ బీజేపీ ఎల్లప్పుడూ వారికి ఉంటు ంద న్నారు.దీనితో ఉపాధ్యాయ సంఘం నాయకులు, హరీష్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్ర మంలో ఏ. పి. టి. ఎఫ్‌జెన్నేనాగప్ప,గోపాలకృష్ణమారెప్ప నరసింహులు,బయన్న వాసుకుమార్, శంకర్ నారాయణ, హేమంత్, బాలయ్య, జగదీష్, రవికుమార్, చంద్రుడు, చంద్రశేఖర్, లోకేష్, ఆదినారాయణ, నరసింహమూర్తి,భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి ఇలాకా...మజాకా...!

■ ఇన్చార్జ్ అధికారులతో ఇక్కట్లు ■ 'పట్టు' కోల్పోతున్న పాలన ■ 15 నెలలుగా ఇదే దుస్థితి




**ముదిగుబ్బ సెప్టెంబర్ 13 మనంన్యూస్ :** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మవరం నియోజక వర్గంలోని కీలకమైన ముదిగుబ్బ ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే పెద్ద మండలం.. భౌగోళికంగానూ జనాభా ప్రాతిపదికగాను, వైశాల్యంలోనూ ముది గుబ్బ మండలం పెద్దది. మండలంలో 96 గ్రామాలు 25 గ్రామపంచాయతీలు, 21 గ్రామ సచివాలయాలు, 17 ఎంపిటిసి స్థానాలు ఉన్నాయి. ధర్మవరం నియోజకవర్గంలో ధర్మవరం పట్టణం తర్వాత రెండో స్థానాన్ని ఇది ఆక్రమించుకుంది. ఇంత ఘన చరిత్ర కలిగిన ముదిగుబ్బ మండల పరిపాలన పట్టు కోల్పోతున్నట్లు మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. కారణం ప్రధాన శాఖలైన రెవెన్యూ, మండల పరిషత్ లాంటి పెద్ద వ్యవస్థలకు రెగ్యులర్ మండల అధికారులు లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా చెప్పు కుంటున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సుమారు 15 నెలలు కావస్తున్నప్పటికీ మండల అధికారులు రెగ్యులర్‌గా లేకపోవడం ఆయా రంగాల్లో అభివృద్ధికి కుంటుపడుతోంది. గతంలో ఇక్కడ పనిచేసిన రెవెన్యూ శాఖలో తహసీల్దారుగా పని చేసిననాగేంద్రఏడాది కిందట పదోన్నతిపై డిప్యూటీ కలెక్టర్ గా కడప జిల్లాకు బదిలీ అయ్యారు. దీంతో తహసీల్దార్ కుర్చీ ఖాళీ ఏర్పడింది. ఇక్కడే డిప్యూటీ తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న నారాయణస్వామిని ఫుల్ అడిషనల్ చార్జ్ (ఎఫ్ఏసి) బాధితులు అప్పగించారు. అప్పటినుండి ఈయనే ఇంచార్జ్ తహసిల్దార్‌గా వ్యవహరి స్తున్నారు. ఓవైపు డిప్యూటీతహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్నప్పటికీ మరోవైపు తహసిల్దార్‌గా బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఇక్కడ ఇద్దరు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఉండాల్సి ఉండగా ఒకరు కూడా లేకపోవడం శోచనీయం. ఇటీవల పెనుగొండపై ఇక్కడికి బదిలీపై వచ్చిన సీనియర్ అసిస్టెంట్ భాస్కర్ రెడ్డినే ఆర్ ఐగా ఇంచార్జ్‌గా బాధ్యతలు తీసుకున్నారు. ఇలా ఇన్చార్జి పాలనతో మండల ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. ఇకపోతే మరో ప్రధాన శాఖ అయినా మండల పరిషత్ కార్యాలయానికి రెగ్యులర్ అధికారులు నియ మించబడలేదు. గతంలో ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన విజయలక్ష్మి బదిలీపై రాప్తాడు మండలానికి వెళ్లారు. ఇక అప్పటినుండి ఈ పోస్టు ఖాళీగానే ఉంది. దీంతో ఇక్కడే ఈఓఆర్డిగా పని చేసేదివాకర్‌నుతాత్కాలికంగా ఎంపీడీవో ఎఫ్ఎసిగా బాధ్యతలు స్వీకరించారు. అయితే ఆయన అనారోగ్య పరిస్థితుల కారణంగా సుమారు ఐదు ఆరు నెలల పాటు బలవంతంగానే నెట్టుకొచ్చారు. ఇక చేసేది లేక తలుపుల మండలంలో రెగ్యులర్ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న నసీమాను సుమారు నెల రోజుల కిందట ముదిగుబ్బ మండలానికి ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. ఆమె




కూడా పూర్తిస్థాయిలో విధులను నిర్వహించలేకపోతున్నారు. తలుపుల మండలం నుండి అప్పుడప్పుడు ఇక్కడికి వచ్చి ఇంచార్జ్ బాధ్యతలను నిర్వర్తించాల్సి వస్తోంది. పంచాయతీ కార్యదర్శుల పనితీరు, మరోవైపు సచివాలయాల వ్యవస్థ పర్యవేక్షణ, ప్రభుత్వ పాఠశాలలు గ్రామపంచాయతీకి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణీ, తదితర అంశాలకు సంబంధించిన పనులు వేగవంతంగా సాగడం లేదన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ ప్రాతినిథ్యం వహిస్తున్న ధర్మవరం నియోజవర్గంలో పరిస్థితి ఇలా ఉంటే ముది గుబ్బ మండల అభివృద్ధి ఎలా జరుగుతుందని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మంత్రి జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని ముదిగుబ్బ మండలానికి రెగ్యులర్ అధికారులను నియమించి అభివృద్ధి సహకరించగలరని ప్రజలు కోరుతున్నారు.

# రిజర్వేషన్లు పెంపు మా హక్కు

### జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్



**అనంతపురం, సెప్టెంబర్ 13 మనంన్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీసీగా ఉన్న బీసీలకు 49 శాతం రిజర్వేషన్ల పెంచుకుండా అన్యాయం జరుగుతుందంటే తమ వర్గాలు ఎంత వెనకబడిపోయమో అర్థం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ అమర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం జేఏసీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి అమర్ యాదవ్ మాట్లాడుతూ.. ఎన్నికల అప్పుడు అన్ని రాజకీయ పార్టీలు తమది బీసీ పార్టీ అని, బీసీ రిజర్వేషన్ల పెంపుకు తాము కట్టుబడి ఉన్నామని, ఈ పార్టీలు మావి కాదని, బీసీలే పార్టీకి వెన్నెముక అని, ఇవి మీ బీసీల పార్టీలని తప్పుడు ప్రసంగాలిచ్చి బీసీలతో ఓట్లు వేయించుకొని తీరా అధికారం దక్కాక వారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత బీసీల వైపు కన్నెత్తి చూడరాని ఆరోపించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఓబీసీలకు 49 శాతం రిజర్వేషన్లు మించ కూడని ఆరోజు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. ఆ విధంగా తమ వర్గాలకు విద్య, వైద్యం, ఉపాధి, స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవులలో 49 శాతం రిజర్వేషన్లు.. ఎస్సీఎస్టీలకుఏవిధంగాఅయితే రిజర్వు పార్లమెంట్, శాసనసభ నియోజకవర్గాలు స్థానాలు ఉన్నాయో, ఆ విధంగా జనాభా ప్రతిపాదన, ప్రకారం బీసీలకు కూడా రిజర్వు ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలు కేటాయించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభ ుత్వాలను డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ ఉద్యోగుల పైన జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా బీసీలకు కూడా బీసీ యాక్ట్ చట్టం తేవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# విద్యార్థులకు ఇంటాక్ నేషనల్ హెరిటేజ్ క్విజ్ పోటీలు

### టివి రెడ్డికి ఇంటాక్ జీవితకాల సభ్యత్వం



**అనంతపురం సెప్టెంబర్ 13 మనం న్యూస్ ప్రతినిధి:** అనంతపురము జిల్లా చాప్టర్ ఆధ్వర్యంలో అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వారి సహకారంతో ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం ఇంటాక్ నేషనల్ హెరిటేజ్ క్విజ్ 2025 పోటీల కార్యక్రమం నిర్వహించారు. ఈ పోటీలలో సివిఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, లక్ష్మీ సీనరీ స్కూల్, పొట్టి శ్రీరాములు హై స్కూల్, శారద మున్సిపల్ కార్పొరేషన్ బాలికోన్నత పాఠశాల, రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్, రాజేంద్ర మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. పాల్గొన్న విద్యార్థులందరికీ మొదటి దశలో వ్రాత పరీక్ష నిర్వహించారు. అందులో నెగ్గిన నాలుగు బృందాలను మలిదశలో ఎంపిక చేసి క్విజ్ మాస్టర్ ద్వారా ఐదు రౌండ్లు భిన్నమైన సాంస్కృతిక వారసత్వ ప్రముఖ వ్యక్తుల గురించి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, స్థానాలలో రోటరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన విద్యార్థులు, సివిఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు తృతీయ స్థానంలోనూ, శారద మునిసిపల్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు నాల్గవ స్థానంలో నిలిచారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలు,పుస్తకాలు బహుమతులుగా అందజేసారు. టి.వి.రెడ్డికి ఇంటాక్ జీవితకాల సభ్యత్వం : అనంతపురం జిల్లా చాప్టర్ జీవితకాల సభ్యుడుగా చేరిన తెలుగు వెలుగు సాహితీ, సామాజిక సంస్థ అధ్యక్షులు టీవీ. రెడ్డికి ఇంటాక్ కేంద్ర కార్యాలయం(డిల్లీ) నుంచి వచ్చిన సభ్యత్వ గుర్తింపు కార్డు ,సర్టిఫికెట్, బ్యాడ్జ్ ను జిల్లా చాప్టర్ కన్వీనర్ రామ్ కుమార్,కోకన్వీనర్పిడతల కృష్ణమూర్తిలు అందజేశారు.కార్యక్రమంలో సభ్యులు జూటూరు షరీఫ్, షేక్ రియాజుద్దీన్, మహమ్మద్ ఖాసీం, షేక్షావలి, శ్రీనిధి, రఘు, డాక్టర్ నాగభూషణం, బి.జి.ఆర్ గుప్తా లు పాల్గొన్నారు. అలాగే వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హోరాహోరీగా సాగిన సెమీ ఫైనల్స్ - ప్రేక్షకులను ఉర్రూతలూగించిన మ్యాచ్‌లు

### క్రీడలు యువతలో క్రమశిక్షణ, ప్రతిభను వెలికితీస్తాయి..

### నియోజకవర్గం ఇంచార్జి హరీష్ బాబు



**ధర్మవరం సెప్టెంబర్ 13 మనంన్యూస్** : క్రీడలు యువతలో క్రమశిక్షణ, ప్రతిభను వెలికి తీస్తాయని నియోజకవర్గం ఇంచార్జి హరీష్ బాబు పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలోని ఆర్డిటి మైదానంలో శనివారం జరిగిన అటల్ బిహారి వాజ్ పాయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్–2 సెమీ ఫైనల్ పోటీలు ఉత్కంఠ భరితంగా, హోరాహోరీగా కొనసాగాయి. క్రీడా ప్రియుల సమక్షంలో జరిగిన ఈ రెండు ముఖ్య పోటీలు ప్రేక్షకులను ఉర్రూత లూగించాయి.మొదటి మ్యాచ్‌లో డ్రాగన్ – లెవెన్స్ జట్టు, గొట్లూరు జట్లు తలపడ్డాయి. ఈ పోరును బీరే కేశవ టాస్ వేసి ప్రారంభించారు. టాస్ అనంతరం ఆడిన డ్రాగన్ – లెవెన్స్ జట్టు నాలుగు వికెట్ల నష్టానికి 12 ఓవర్లలో 174 పరుగులు చేశారు. ప్రత్యర్థిగా బరిలోకి దిగిన గొట్లూరు జట్టు మాత్రం 100 పరుగులకే 8 వికెట్లు కోల్పోయి పరాజయం పాలైంది. చివరికి డ్రాగన్ – లెవెన్స్ జట్టు 74 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. రెండవ సెమీ ఫైనల్ మ్యాచ్‌లో లక్ష్మీ నరసింహ – లెవెన్స్ జట్టు, హిందూపూర్ హంటర్స్ జట్లు తలపడ్డాయి. ఈ పోరును బీజేపీ నాయకులు కృష్ణాపురం జమీర్ టాస్ వేసి ప్రారంభించారు. ముందుగా ఆడిన లక్ష్మీ నరసింహ – లెవెన్స్ జట్టు నాలుగు వికెట్ల నష్టానికి 12 ఓవర్లలో 103 పరుగులు చేసింది. అయితే ప్రత్యర్థి హిందూపూర్ హంటర్స్ జట్టు రెండు వికెట్ల నష్టానికి కేవలం 7 ఓవర్లలోనే 108 పరుగులు చేసి లక్ష్యాన్ని ఛేదించింది. ఫలితంగా హిందూపూర్ హంటర్స్ జట్టు 8 వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని నమోదు చేసింది.ఈ రెండు మ్యాచ్‌లలో విశేష ప్రతిభ కనబరిచిన ఏం. ప్రశాంత్ రెడ్డి (డ్రాగన్ %–% లెవెన్స్) అయాజ్ (హిందూపూర్ హంటర్స్)లకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ పురస్కారాలు దక్కాయి. ఈ జ్ఞాపికలను ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, ఆర్డిటి రీజినల్ డైరెక్టర్ హనుమంతప్ప, బీజేపీ నాయకులు కృష్ణాపురం జమీర్ లు అందజేశారు.ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, పోటీ తత్వం, ఆరోగ్యవంతమైన జీవనశైలి కోసం ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. అటల్ బిహారి వాజ్ పాయ్ స్మారక టోర్నమెంట్ వంటి పోటీలు గ్రామీణ ప్రాంతాల యువత ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కోచ్ రాజశేఖర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొంక నాగార్జున, శ్యామ రావు, బీరే కేశవ, ఎర్రజోడు లోకేష్, సొమ్లా నాయక్, జూటూరు వెంకటేష్, పెద్దకోట్ల ఆనంద్, కుంచెపు నారప్ప, తదితరులు పాల్గొన్నారు.



# రాజీమార్గమే రాజమార్గం

### సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు

**ధర్మవరం సెప్టెంబర్ 13 మనంన్యూస్** : రాజీమార్గమే రాజ మార్గమని సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ బొజ్జప్పలు పేర్కొన్నారు.ధర్మవరం కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా జడ్జిలు మాట్లాడుతూ ఈ జాతీయ లోక్ అదాలత్ లో 28 కేసులు పరిష్కారం కాపాడ్డాయని తెలిపారు. ఇందులో ఫ్రీ లిటికేషన్ కేసులు 8, మూడు సివిల్ కేసులు,నాలుగు చెక్ బౌన్స్ కేసులు, రెండు ఎక్సైజ్ కేసులు,11ఐ.ఎఫ్.సి కేసులు,మొత్తం 28 కేసులు పరిష్కరించబడినట్లు తెలిపారు. ఈ కేసులన్నీ రాజీకి తగ్గ కేసులు మాత్రమేనని అన్నారు. కార్యక్రమంలోబార్అసోసియేషన్‌సభ్యులతో పాటు, న్యాయవాదులు డిఎల్ఎన్. మూర్తి, వెంకటరామిరెడ్డి, బిల్లే రవీంద్ర, పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

